# Senior Officials' India-France-Australia Trilateral Dialogue

February 24, 2021

## భారత్-ఫ్రాన్స్-ఆస్ట్రేలియా సీనియర్ అధికారుల త్రైపాక్షిక చర్చలు

ఫిబ్రవరి 24, 2021

భారత్-ఫ్రాన్స్-ఆస్ట్రేలియా సీనియర్ అధికారుల సమావేశం నేడు జరిగింది. భారతీయ పక్షానికి జాయింట్ సెక్రటరీ (యూరప్ పశ్చిమం) శ్రీ సందీప్ చక్రవర్తి నేతృత్వం వహించగా, ఫ్రెంచ్ పక్షానికి డైరెక్టర్ (ఆసియా మరియు ఓషియానియా) శ్రీ బెర్ట్రాండ్ లార్థోలారీ, ఆస్ట్రేలియా పక్షానికి ఫస్ట్ అసిస్టెంట్ సెక్రటరీ (ఉత్తర మరియు దక్షిణ ఆసియా విభాగం) శ్రీ గ్యారీ కోవాన్ మరియు ఫస్ట్ అసిస్టెంట్ సెక్రటరీ (యూరప్ మరియు లాటిన్ అమెరికా విభాగం) శ్రీ జాన్ గిరింగ్ సారథ్యం వహించారు.

మారిటైమ్ భద్రత, మానవతా సాయం మరియు విపత్తుల నుంచి ఉపశమనం (హెచ్ఏడీఆర్), బ్లూ ఎకానమీ, ప్రొటెక్షన్ ఆఫ్ మెరైన్ గ్లోబల్ కామన్స్, అక్రమ, అనియంత్రిత మరియు నివేదించబడని (ఐయూయూ) చేపల వేటపై పోరాటం అలాగే బహుళపక్ష వేదికల్లో సహకారం సహా 2020 సెప్టెంబర్‌లో జరిగిన విదేశాంగ కార్యదర్శి స్థాయి త్రైపాక్షిక చర్చల్లో తీసుకున్న నిర్ణయాల అమలు పురోగతిని మూడు పక్షాలు సమీక్షించాయి. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో త్రైపాక్షిక సహకారాన్ని మరింత పెంపొందించుకోడానికి తీసుకోవాల్సిన తదుపరి చర్యల గురించి కూడా వారు చర్చించారు.

**న్యూఢిల్లీ**

**ఫిబ్రవరి 24, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.